ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!

కాంగ్రెస్ వస్తే... కటిక చీకట్లే

నాడు పంటకు నీరు పెట్టేందుకు నిత్యం పడిగాపులే..

- ఎక్కడ చూసినా కాలిపోయిన మోటర్లు.. పేలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లే..
- కంటే నిండా నిద్రలేదు... కరెంటొస్తే జాడుండదు..
- ధరణితో దళారుల దందాకు చెక్
- 'భూమాత'తో భూయాజమాన్యం 'హస్త'గత సమాప్తం
- కాంగ్రెస్ పార్టీ నేతల హామీలపై కన్నెర్ర చేస్తున్న రైతాంగం

కాంగ్రెస్ పార్టీ అంటేనే కరెంట్ కోతలు.. కర్షకుల ఆత్మహత్యలు.. ఆకలి చావులేనని యావత్ తెలంగాణ రైతులు గుర్తుచేసుకుంటున్నారు. దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్‌పార్టీ తమకు కష్టాలే మిగిల్చారని, అధికారంలోకి రాక ముందు లేని పోని హామీలిచ్చి, అధికారం చేజిక్కించుకున్న తర్వాత మాట మార్చడం వారికి అలవాటంటున్నారు. అది చాలదన్నట్టు మరోసారి అసెంబ్లీ ఎన్నికల్లో రైతులను మోసం చేసేందుకు కాంగ్రెస్‌పార్టీ దిగారంటున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పంటలకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇస్తుంటే పీసీసీ అధ్యక్షుడు మూడుగంటల కరెంట్ ఇస్తే సరిపోతుందనడంపై ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పది హెచ్‌పీ మోటర్ వాడడం రైతుల వల్ల కాదని, అంత అర్థిక భారం మోయలేరంటున్నారు. 'ధరణి' స్థానంలో 'భూమాత'ను తెచ్చి పచ్చగా ఉన్న గ్రామాల్లో భూతగాదాలు పెట్టేందుకు కాంగ్రెస్ సిద్ధమైందంటున్నారు. రైతులను పీడించుకుతిన్న ముత్తాతల కాలం నాటి పటేల్, పట్వారీ వ్యవస్థను తీసుకొచ్చేందుకు కుట్రలు పన్నుతుందంటున్నారు. గిట్టు తగాదాలు, దళారీ వ్యవస్థకు ఆజ్యం పోసేందుకు ఎదురుచూస్తున్నదంటున్నారు. రెవెన్యూ వ్యవస్థలో తిరిగి లంచాల పీడ తెచ్చేందుకు యత్నిస్తుందని మండిపడుతున్నారు.

– సిద్దిపేట జిల్లాబెటర్‌పర్క్, నవంబర్ 28

వ్యవసాయానికి 24 గంటల కరెంట్ కావాలి

రాయపోల్, నవంబర్ 28: కాంగ్రెస్ హయాంలో రాత్రి మూడు,పగలు నాలుగు గంటల కరెంట్ మాత్రమే ఇచ్చేది. ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతదో తెలిసేదికాదు. సీఎం కేసీఆర్ వచ్చిన తర్వాత 24 గంటల పాటు నిరంతరంగా సరఫరా చేయిస్తున్నారు. 24 గంటల కరెంట్ వల్ల ఐదు ఎకరాల్లో వివిధ రకాల కూరగాయల పంటలు సాగుచేస్తున్నాం. రైతుబంధు వల్ల పంట పెట్టుబడి సాయం అందిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రైతులు రాజులుగా బతుకుతున్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎరువులు, విత్తనాల కోసం అనేక ఇబ్బందులు ఉండేవి. కేసీఆర్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ఇస్తూ గ్రామాల్లోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. రైతులకు పెద్దపీట వేస్తున్న సీఎం కేసీఆర్ కారుగుర్తుకు ఓటు వేస్తాం.

– ఉప్పల పెంటయ్య, వీరనగర్, రాయపోల్ మండలం

మూడుగంటల కరెంట్ రేవంత్‌రెడ్డికే ఎరుక...

హుస్నాబాద్‌టౌన్, నవంబర్ 28: మూడుగంటల కరెంట్‌తోని ఎవుసం ఎట్లనడుస్తదో రేవంత్‌రెడ్డికే ఎరుక. ఆ కరెంట్‌తోని రైతులకు కట్టం తప్పా ఏం లాభంలేదు. ఇప్పుడు ఇస్తున్న కరెంట్ మంచిగ ఉన్నది. రైతులకు ఇరువై నాలుగు గంటలకరెంట్‌తోనే ఎవుసం మంచిగనడుత్తది. కాంగ్రెస్ హయాంలో రాత్రిపూట కరెంట్ వల్ల ఎంత కష్టమైందో మాకు ఎరుక. రైతులకు లాభం చేసే ముచ్చట చెప్పకుండా మళ్లీ బొందలపడే మాటలు బంద్‌సెయ్యాలే. ఈలెక్కనే కరెంట్ ఇయ్యాలే. ఇట్లనే మంచిగ ఉన్నది.

– దొంతరబోయిన కొమురయ్య, రైతు, హుస్నాబాద్ టౌన్

కాంగ్రెసోళ్లు చేసిందేమీ లేదు

సిద్దిపేటరూరల్, నవంబర్ 28: కాంగ్రెసోళ్లు చేసిందేమీ లేదు. కరెంట్ వస్తలేదని కాంగ్రెసోళ్లు అంటున్రు. తీగలను పంటుకుంటే తెలుస్తది. 24 గంటల కరెంట్ రానేవట్టే..పోవుడనేది లేదు. అబద్ధాలు చెప్పుట్లు కాంగ్రెసోళ్లు నంబర్‌వన్ అయితుర్రు. మొన్నటిదాకా కరెంట్ రాదు అన్నరు..గిప్పుడు కరెంట్ వస్తుంటే వత్తనేలేదు అంటున్రు. ఎక్కడెక్కడో కూసొని అంతా మాట్లాడుతుర్రు. ఊర్లకు ఎవరూ వస్తలేదు. కాంగ్రెస్‌కు కొత్తగా రేవంత్‌రెడ్డి అనేటాయన ప్రెసిడెంట్ అయిండట. టీవీల్లో చూస్తున్నం. అన్ని అబద్ధాలు మాట్లాడుతున్నాడు. కరెంట్ వస్తనే లేదు అంటడు. పుట్టకొద్ది వడ్లు పండుతున్నాయి. వట్టిగనే పండుతయా.. వడ్లు కొనుకుంటే అగో కేసీఆర్ కొంటలేదు అన్నరు. ఢిల్లీల ఉన్నోళ్లు దొడ్లు వడ్లు కొనుమంటే కేసీఆర్ కొన్నడా లేదా.. ఏదైనా చేయాలంటే కేసీఆర్‌తోనే అయితది. మాటలు చెప్పుటోళ్లు కాంగ్రెసోళ్లు.. గతంలో ఎట్లుండే కరెంట్ ఎప్పుడు వత్తదో తెల్సుకపోయేది. స్టార్టర్ ఒత్తితేనే తెలిసేది. గిప్పుడు స్టార్టర్ ఒత్తుడే పని లేదు. 24 గంటల కరెంట్ వస్తుంది. గిప్పుడు కరెంట్ షాక్ కొట్టే రోజులు పోయినాయి. కాంగ్రెస్ అంటేనే కరెంట్ కష్టాలు.. వాళ్లవన్నీ ఉత్తమాటలు..తన్నుకునుడే వాళ్ల పని.. పని చేయరు. చేసేటోళ్లను బాధ్నాం చేస్తరు. ఇప్పుడేం ఇబ్బందులు లేవు. కరెంట్, నీళ్లు మస్తుగున్నాయి.

– గంగళ్ల బాలయ్య, రాంపూర్, సిద్దిపేట రూరల్ మండలం

రైతులంతా ఆగమైతరు

కాంగ్రెసోళ్ల మాటలతోనే రైతులంతా ఆగమైతరు. వాళ్లు ఇంకా గెలవక ముందే మూడు గంటల కరెంట్ చాలని.. బోరు, బావులకు 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. గిప్పుడు గింత లొల్లి చేస్తున్నరు. ఒక వేళ గెలిస్తే రైతాంగం ఆగమే అని అర్థమైతుంది. వాళ్లకు అధికారం ఉన్నప్పుడు ఏ విధంగా పాలన చేశారో అంతా చూసినం. ఏ పని కావాలన్న పైరవీలు.. ఇగ చేద్దాం అగ చేద్దాం అనేది.. ఒకరిని మించి మరొకరు ఉంటరు ఆ పార్టీలు. వాళ్ల కుమ్ములాటకే సరిపోతది.. మళ్లీ రైతులకేమో చేత్తరట. వాళ్ల పాలనలో గిన్ని వడ్లు పండినాయా.. కరెంట్ వత్తుండెన.. ఆ బాధలు అందరి రైతులకెరుకే. ఇప్పుడు ఏదో ఉద్ధరిత్తరట. ఎవ్వసం గురించి తెలియని కాంగ్రెసోళ్ల మాటలు నమ్మరు. రైతులకు నీళ్లు, కరెంట్ పుష్కలంగా ఉండడంతో వడ్లు పుట్లకొద్ది పండిస్తున్నారు. బర్లను సాదుకుంటున్నారు. కూరగాయలు పండించుకుంటున్నారు. ఇంత సక్కగా ఎవ్వసం సాగుతుంటే కాంగ్రెసోళ్లు కాళ్లల్లా కట్టె పెట్టే మాటలు మాట్లాడుతున్నారు. ఇప్పుడిప్పుడే రైతులు కొద్దికొద్దిగా బాగుపడ్తున్నరు. చెడగొట్టే మాటలు మానుకోవాలి. మూడు గంటలు కరెంట్ రాదు.. 10 హెచ్‌పీ మోటారు వద్దు.. గిట్టనే 24 గంటల కరెంట్ కావాలి. ఎవలేం చెప్పినా వినం. మా ఎవ్వసం మంచిగ సాగేలా చేస్తున్న సీఎం కేసీఆర్‌ను మరువం.

– ఎల్లయ్య, లింగారెడ్డిపల్లి, సిద్దిపేట

పొద్దటి పూట కరెంటే మంచిది

సిద్దిపేటరూరల్, నవంబర్ 28: పొద్దటి పూట కరెంటే మంచిది. రాత్రి కరెంట్ ఇస్తే ఆగమవుడే. కాంగ్రెసోళ్లకు సోయి లేదు. ఎవ్వసం తెల్వనోళ్లు రాజకీయంలోకి వస్తుర్రు. ఎవ్వసానికి 3 గంటలు సరిపోదు. ఎన్నడైనా ఎవ్వసం చేస్తే తెలుస్తుండే. గతంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు బుక్కెడు బువ్వ దొరకలే. ఇయ్యాల కేసీఆర్ దయవల్ల పాలాలన్నీ పచ్చబడ్డాయి. 24 గంటలు పాలాలకు నీళ్లు పారుతున్నాయి. కాంగ్రెసోళ్లు ఏం చేసిర్రు. ఏమైనా చేయాలంటే కేసీఆర్ అధికారంలో ఉంటేనే అయితది. రేవంత్‌రెడ్డి అనేటాయన ఏదోదో మాట్లాడుతున్నడు. రైతులకు ఎంత కరెంట్ సరఫరా చేయాలో ఆయన ఏంది చెప్పేది. కాంగ్రెస్ గిట్ల అధికారంలోకి వస్తే ఈక ఆగం అవుడే. అప్పట్ల పొరగాళ్లు పని లేక పట్నం పోయేటోళ్లు. ఇప్పుడు కాలం అయితుంది. నీళ్లు మస్తుగున్నాయి.. చేసుకునేటోళ్లకు పని ఊర్లనే ఉంది. ఎక్కడికి పోవాల్సిన పని లేదు. కేసీఆర్ ప్రభుత్వమే ఉండాలే. రైతును కేసీఆర్ కాపాడుతుండు. పోయిన ఏడాది వడ్లు మొత్తం కొన్నాడు. పైసలు బ్యాంకులో ఏసిండు. రైతు సచ్చిపోతే రూ.5 లక్షలు ఇస్తుండు. గి ప్రభుత్వమే మంచిగున్నది.

– కంతుల ఎల్లయ్య, ఇంద్రగూడెం, సిద్దిపేట రూరల్ మండలం

రాత్రి కరెంట్‌తోనే ప్రాణాలు పోయాయి

కాంగ్రెసోళ్ల పాలనలో దొంగ కరెంట్‌తోనే మా ఊళ్లలో ఇద్దరి, ముగ్గురు ప్రాణాలు కూడా కోల్పోయారు. రాత్రి పూట కరెంట్ పెట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు పాయి కుట్టి, కరెంట్ షాక్‌తో చనిపోయారు. కాంగ్రెస్ పాలన రోజుల్లో రైతులు బతుకు ఆగమాగం. మళ్లీ ఇప్పుడేమో మూడు గంటల కరెంట్, 10హెచ్‌పీ మోటర్ గురించి అంటున్నారు. ఇక్కడ బోరు, బావుల్లో 5 హెచ్‌పీ మోటర్లు అయితే ఆగకుండా ఎప్పుడు ఒకే తీరు పోస్తాయి. 5హెచ్‌పీ మోటర్‌కే సుమారు రూ.60 వేల ధర ఉంటది. ఇగ 10 హెచ్‌పీ మోటర్‌కు అన్ని కలిపితే రూ. లక్ష దాటుతాయి. లక్షలు, లక్షలు పెట్టి మోటర్లు కొని ఎవ్వసం చేసే పరిస్థితి ఉండదు. కాంగ్రెస్ నాయకులు చెప్పేది ఎద్దు, ఎవ్వసం లేనోళ్లే ముచ్చట్లు . రైతుల సాధక, బాధకాలు తెల్వనోళ్లు. కాంగ్రెస్ వాళ్లే మాటలు వింటేనే అర్థం అవుతుంది. ఎవ్వసం గురించి ఏం తెల్వదని.

– అల్లాడి వినోద, మహిళా రైతు, గోపర్ధనగిరి, అక్కన్నపేట

మూడుగంటల కరెంట్‌తో ఏంచేయాలి

హుస్నాబాద్‌టౌన్, నవంబర్ 28: మూడుగంటల కరెంట్‌తోని ఏం పంటలు పండిత్తరు. రైతులనోట్ల మట్టికొట్టేతట్టు చేసుడు ఎందుకు. ఇరవై నాలుగు గంటలు కరెంట్‌తోనే ఇంతపంటలు పండుతున్నాయి. ఎక్కడికైనా పోయి మళ్లీ వచ్చి కరెంట్ పెట్టుకుంటున్నాం. అందరం ఒకసారే పెడితే మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఉంటాయా.. మళ్లీ మోటర్లు కాలుడు, ఫీజులు పోవుడు అయితది. కాంగ్రెస్ అంటేనే కరెంట్ కష్టాలు.. వాళ్లవన్నీ ఉత్తమాటలు..తన్నుకునుడే వాళ్ల పని.. పని చేయరు. చేసేటోళ్లను బాధ్నాం చేస్తరు. ఇప్పుడేం ఇబ్బందులు లేవు. కరెంట్, నీళ్లు మస్తుగున్నాయి. రైతులు రాత్రిపూట వచ్చి కరెంట్ పెట్టుకునేటట్టు చేయకండి... రైతులకు మల్ల బాధలు పెట్టకండి.

–కాశబోయిన ఈరయ్య, రైతు, హుస్నాబాద్‌టౌన్

రైతులను రేవంత్‌రెడ్డి ఆగంచేస్తుండు...

హుస్నాబాద్‌టౌన్, నవంబర్ 28: పదవికోసమే రైతులను రేవంత్‌రెడ్డి ఆగం చేస్తుండు.... మూడుగంటల కరెంట్‌తో ఎవ్వసం ఎట్ల అయితది. అందరూ ఒకసారే మోటర్లు ఆన్ చేసేత ఉంటాయా..టెన్ హెచ్‌పీ మోటర్లు నడిచే ఎవ్వసం లేదు.. నీళ్లు కూడా సరిపోవు.. పదవికోసం గిట్ల చేసుడు పద్దతి కాదు. రాత్రిపూట కరెంట్ సక్కగ రాక మస్తు కష్టం అయ్యేది. పాములు, తేళ్ల భయం మస్తు ఉండే... ఆరాత్రిపోతే కరెంట్ సక్కగ ఇయ్యక పంటలు ఎండిపోవుడు అయింది. పదేండ్లనుంచి కరెంట్ గురించి తిప్పులు లేవు... మోటర్లుకాలుడులేదు.. ఇరవై నాలుగుగంటల కరెంట్‌మంచిగ వస్తుంది. పంటలు కూడా మంచిగ పండుతున్నాయి.

– దొంతరబోయిన అయిలయ్య,రైతు, హుస్నాబాద్ టౌన్

రైతులకు ఎనకటి కష్టాలు

గత తొమ్మిదేండ్ల నుంచి నేటి వరకు 24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నారు. 24 గంటల కరెంట్‌తో రైతులు ఏ ఇబ్బందులు లేకుండా పంటలు పండించుకుంటూ ఎవ్వసం చేసుకుంటున్నారు. గిప్పుడు కాంగ్రెస్ నాయకుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంట్ ఇస్తా 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకొని ఎవ్వసం చేయాలని చెప్పడం పట్ల రైతులు భయ పడుతున్నారు. అధికారులు, కాంగ్రెసోళ్ల జేబులు నింపే భూమాత మా రైతులకు వద్దు. ధరణే మాకు ఎలాంటి కష్టాలు లేకుండా మంచిగా ఉంది. 24 గంటల కరెంటే ఉండాలి. భూములు మంచిగా ఉండాలంటే ధరిణే ఉండాలి.

– ముగుల్ల (దొమ్మాట) కొమురయ్య, రైతు, మిరుదొడ్డి

జాగారం చేసే రోజులు రావొద్దు

తెలంగాణ రాక ముందు కరెంట్ కోసం జాగారం చేసేదాన్ని. అర్ధరాత్రి మా వోళ్లను లేపి మోటరు పెట్టి రమ్మని పంపేదాన్ని. కరెంట్ వచ్చేదాకా నేను జాగారం చేస్తే కరెంట్ వొచ్చిన తర్వాత మా వారు జాగారం చేసేది. మళ్లీ కరెంట్ అన్న సక్కగా వచ్చేది కాదు. మధ్య మధ్యలో పోయి వొస్తుండే ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజుల్ కొట్టేస్తుండే. గట్లన్నే మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు మాటిమాటికి కాలిపోతుండే. కేసీఆర్ సారు ముఖ్యమంత్రి అయిన తర్వాతనే 24 గంటల కరెంట్ వస్తున్నది. అవసరం వచ్చినప్పుడు మోటరు పెట్టుకొని ఆ తర్వాత బంద్ చేసుకుంటున్నాం. మళ్లీ ఎనకటి లెక్క జాగారం చేసే రోజులు రావొద్దని మొక్కుకుంటున్నా.

– కొండపాక శంకరవ్వ, మహిళా రైతు, గురువన్నపేట,కొమురవెల్లి మండలం

పంటలు ఎట్లా పండుతాయి

మూడు గంటల కరెంట్ ఎక్కడ సరిపోతది. ఆ కరెంట్‌తో ఎట్లా పంట పండిస్తం. కాంగ్రెస్ నాయకులు మూడు గంటల కరెంట్ అనడమే చాలా తప్పు. ఆ కరెంట్‌తో ఒక్క మడి పారుతది, మిగిలిన మడులకు నీరు ఎట్ల..?10 హెచ్‌పీ మోటర్లు పెడితే రైతులకు చాలా ఇబ్బందులు తలెత్తుతాయి. ఆ మోటర్లకు సరిపడే పెద్ద పైపులు వేయాలి. తరచూ మోటర్లు కాలిపోతాయి. కాంగ్రెస్ నాయకులు కరెంట్ గురించే మాట్లాడొద్దు. వ్యవసాయమంటే...ఏసీ రూమ్‌లో కూర్చుండి మాట్లాడటం కాదు. దుక్కి దున్ని పంట పండిస్తే తెలుస్తది. మూడు గంటల కరెంట్..10 హెచ్‌పీ మోటర్లు అంటే ఎవ్వసం తెల్వనోళ్లకు చెప్పుకోవాలి.

– స్వామి, రైతు, భూంపల్లి, దుబ్బాక

24 గంటల కరెంట్‌తో పచ్చగా పంటలు

నారాయణరావుపేట, నవంబర్ 28: సీఎం కేసీఆర్ ఇస్తున్న 24 గంటల కరెంట్‌తో పంటలు పచ్చగా ఉంటున్నాయి. రైతుల ఆత్మహత్యలు తగ్గిపోయాయి. కాంగ్రెస్ హయాంలో కరెంట్ లేక రైతులు నానా ఇబ్బందులు పడ్డారు.మూడు గంటల కరెంట్ ఇచ్చి 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని కాంగ్రెస్ వాళ్లు చెబుతుంటే నవ్వొస్తుంది. అమాయకర్లను కోనాలంటే మాటలా..చాలా ఖర్చు అవుతుంది..బీఆర్ఎస్ ప్రభుత్వం మా రైతుల పంట పొలాలకు 24 గంటలు కరెంట్ ఇస్తుంది. ప్రతి ఏటా రెండు పంటలు పండించుకోగలుగుతున్నాం. ఇప్పుడు రైతులంతా సంతోషంగా ఉన్నారు. 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వమే రైతాంగానికి మేలు.

– దరిపల్లి విఠల్, రైతు, మాల్యాల, నారాయణరావుపేట మండలం

ధరణిని తీసేస్తే మళ్లీ పాత రోజులే వస్తాయి

రాయపోల్, నవంబర్ 28: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు .తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల కష్టాలు తెలిసిన సీఎం కేసీఆర్ రెవెన్యూ సేవలు సులభతరమయ్యేవిధంగా ధరణి పోర్టల్‌ను ప్రవేశపెట్టడం హర్షణీయం. గతంలో రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరిగి ఇబ్బందులు పడేవారు.ఇప్పుడు ఆ పరిస్థితి లేదు సాఫీగా భూక్రయ విక్రయాలు ప్రశాంతంగా జరుగుతున్నాయి. ప్రశాంతంగా ఉన్న రైతులను ఇబ్బందులు పెట్టేందుకు కాంగ్రెస్ నాయకులు పాత రెవెన్యూ విధానాలు తీసుకొస్తాం అంటున్నారు. అలా జరిగితే రైతులు పాత రోజులు మళ్లీ చవిచుడాల్సి వస్తది. కాంగ్రెసను రానివ్వం.సీఎం కేసీఆర్ వెన్నంటే రైతులుండరూ ఉంటారు. కాంగ్రెస్ మూడు గంటల కరెంట్‌ను నమ్మొద్దు

– చిదు వినయ్‌రెడ్డి, రైతు, వడ్డేపల్లి, రాయపోల్ మండలం

ఇప్పుడే భూములకు రక్షణ

ధరణి లేకముందు పట్వారీ చుట్టూ తిరిగి ఇబ్బందులు పడేది. ధరణి వచ్చిన తర్వాత భూములకు రక్షణ వచ్చింది. మా భూమి మా పేరు మీద చేసుకునేందుకు వీఆర్వోల చుట్టూ తిరిగి ఎన్ని పైసలు పోగొట్టుకున్నామో.. ఆలోచిస్తే బాధ కలుగుతుంది. పట్వారీ వ్యవస్థ ఉన్నప్పుడు వాళ్లు పైసలు ఎవరికి ఇస్తే భూములు వాళ్ల పేరుమీద రాశారు. భూముల పంచాయతీలు ఎక్కువగా ఉండేది. ధరణి వచ్చిన తర్వాత భూములు మొత్తం ఆన్‌లైన్‌లో చూసుకునే అవకాశం కలిగింది. భూములపై పూర్తిగా సర్వ హక్కులు ఇచ్చిర్రు. ధరణిని తీసేస్తే తహసీల్ కార్యాలయం, వీఆర్‌వో చుట్టూ తిరుగుడు తప్పదు.

– శ్రీనివాస్, రైతు, సిద్దిపేట

బీఆర్ఎస్ వచ్చాకే రైతుల సమస్యలు దూరం

సీఎం కేసీఆర్ సారు తెచ్చిన ధరణితో రైతులకు సమస్యలు లేకుండా పోయాయి. కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్రు. కానీ ధరణిలో ఎక్కిన తర్వాత రైతు భూమి భద్రంగా బ్యాంకులో ఉంచుకున్నట్లే. ఎందుకంటే బ్యాంకులో ఆ మనిషి లేకుంటే పైసలు ఎట్లయితే ఇస్తరో గిద కూడా రైతు వేలుముద్ర పెడితేనే మరో వ్యక్తి పేరు మీదికి బదిలీ అవుతుంది. రైతులు ఆఫీసుల చుట్టూ తిరగకుండానే రికార్డులోఎక్కుతుంది. గిప్పుడు పైరవీకారులతో పని లేకుండా పోయింది. కాంగ్రెసోళ్లు ధరణిని తీసేస్తమంటున్నారు. కాంగ్రెసోళ్లు వస్తే మళ్లీ మనం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే.

– దువ్వాల కనకయ్య, రైతు, రాంసాగర్, కొమురవెల్లి మండలం

ధరణిని తీసేస్తే దళారులదే రాజ్యం

రాయపోల్, నవంబర్ 28: సీఎం కేసీఆర్ రైతుల కోసం ధరణి పోర్టల్ తీసుకొచ్చి భూములకు భద్రత కల్పించారు. కాంగ్రెస్ వస్తే ధరణిని తీసేస్తామంటున్నది. ధరణిని తీసేస్తే రైతులు అగమవుతారు.కాంగ్రెస్ హయాంలో పటేల్, పట్వారీ వ్యవస్థలో దొంగ రిజిస్ట్రేషన్లు చేసేండ్రు. రెవెన్యూ రికార్డులు తారుమారు చేశారు. రికార్డులు మాయం చేసి సామన్య రైతులను మోసగించారు. అరచేతిలో భూమి వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ధరణి రైతులకు ఆయుధం లాంటిది. సీఎం కేసీఆర్ చేసిన గొప్ప పనులు గతంలో ఏనాయకుడు కూడా చేయలేదు.

– సర్పంగారి యాదవరెడ్డి, రైతు, తిర్మాలాపూర్, దౌల్తాబాద్ మండలం

ఎవ్వసం అంటే తెల్వనోడు రేవంత్

సిద్దిపేటరూరల్, నవంబర్ 28: ఎవ్వసం అంటే తెల్వనోడు రేవంత్. గాసొంటోడికి కాంగ్రెసోళ్లు పగ్గాలు ఇచ్చిర్రు. ఇక నోటికి ఏదిపడితే అది మాట్లాడుతుండు. ఎక్కడికి పోతే అక్కడి పాట పడుతుండు. మూడు గంటల కరెంట్ సరిపోదని ఓసారి చెబుతుండు. మరో సభల గంట చాలు అంటుండు. 10 హెచ్‌పీ మోటర్లు పెడితే నీళ్లు ఉండవు,ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. మేమంతా విద్యుత్ కార్యాలయాల్లో ఉండాల్సిందే.. ఎందుకంటే కరెంట్ ఉంటేనే ఎవ్వసం నడుస్తుది. రేవంత్‌రెడ్డికి ఎవ్వసం అంటే తెల్వదు. రైతుల బాధలు ఏనాడైనా చూసిండా. అధికారం కోసం పాకులాడుతుండు తప్పా..కాంగ్రెసోళ్లు ఎన్నడూ కూడా రైతులను పట్టించుకోలేదు.. గతంలో వీళ్లేకదా పాలించింది. మరి ఏం చేసిండ్రు. రైతును ఆదుకున్నది కేసీఆర్ వల్లనే అయితది. సచ్చిపోతే రూ.5 లక్షలు ఇస్తుండు. ట్రైంకు రైతు బంధు ఇస్తుండు. ఇంకా ఏంకావాలే. 5 హెచ్‌పీ మోటర్‌తో 24 గంటల కరెంట్ ఇస్తేనే అప్పుడప్పుడు లోడ్ పడుతుంది. కాంగ్రెస్ ఉన్నప్పుడు మోటర్లు, స్టార్టర్లు కాలిపోతుండే. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే 15 రోజులు కార్యాలయాల చుట్టూ తిరిగేది. ట్రాక్టర్ల ద్వారా సిద్దిపేటకు పోయి మరమ్మతులు చేయించుకునే దగ్గరుండి తెచ్చుకునేది. మళ్లీ ఆ పరిస్థితి రావాల్నా. కాంగ్రెస్ హయాంలో ఏం మంచిగున్నది. పొలాలు ఎండిపోవుడు తప్పా..ఇప్పుడు వడ్లు మస్తుగ పండుతున్నాయి. ట్రైంకు కంటా పెట్టి కొంటున్నర్రు. ఆగం అయితే గోస పడతం. కాంగ్రెస్ కంటే కేసీఆరే నయం. – గుర్రం రాములు, రైతు, పెద్దలింగారెడ్డిపల్లి, సిద్దిపేటరూరల్